GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

T MEDIA టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : శుక్రవారం- డిసెంబర్ 08-2023 పేజీలు : 3



## రేపటి నుంచి మహిళలకు
# ఉచిత బస్సు ప్రయాణం

**మంత్రి శ్రీధర్ బాబు**

**టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్:**ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలపై మొదటి కేబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కేబినెట్ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేబినెట్ మిటింగ్ నిర్ణయాల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో రెండు గ్యారెంటీలపై చర్చ జరిగిందని, వాటిని సోనియా గాంధీ పుట్టినరోజైన డిసెంబర్ 9 నుంచి అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అయితే అవి ఏ గ్యారెంటీలు ఒకటి మహిళకు ఉచిత బస్సు, రెండవది 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.ఇక అమలులోకి రానున్న రెండవ గ్యారెంటీ.. 200 యూనిట్ల ఉచిత్ విద్యుత్ పై ప్రణాళికలు రూపొందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర మార్పు కోసం ఆరు గ్యారెంటీలను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. దీనిపై కేబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. వీటిపై శ్వేతపత్రం విడుదల చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ కొనసాగిస్తామని ఆయన అన్నారు. రాబోయే 5 సంవత్సరాల్లో విద్యుత్ కు అంతరాయం కలగకుండా చూసుకుంటామని ఆయన అన్నారు.

## తెలంగాణకు పట్టిన
# చీడ పీడ వదిలింది



- ప్రగతి భవన్ రండి ఆకాంక్షలు, ఆలోచనలు పంచుకోండి
- ఇలా ప్రమాణం చేశాం.. అలా ఇనుప కంచెలు బద్దలు కొట్టాం
- జ్యోతిరావు పూలే దర్బార్లో ప్రజాదర్బార్
- ఆరు హామీల అమలు ఫైలుపై తొలి సంతకం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్ :** తెలంగాణకు పట్టిన చీడ పీడ వదిలింది. ఇక్కడ ప్రమాణం చేస్తున్న సమయంలో అక్కడ ప్రగతి భవన్ చుట్టూ ఇనుప కంచెను బద్దలు కొట్టించాం. ఇక ఎవరైనా ప్రగతి భవన్కు రావచ్చు. నిరుపేదలు, నిస్సహాయకులు అనే తేడా లేదు. రేపు ఉదయం 10.00 గంటలకు నిర్వహించే జ్యోతిరావు పూలే దర్బార్కు అందరూ రావచ్చు. మీ ఆకాంక్షలు, ఆలోచనలు పంచుకోవచ్చు, అని తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తాను ఇచ్చిన ఆరు హామీల అమలుకు అభయహస్తం చట్టాన్ని చేసే ఫైలుపై తొలి సంతకం చేశారు. అదే విధంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామనే హామీని నెరవేర్చే ముందు ఓ దివ్యాంగురాలు కుమ్మరి రజనికి ఉద్యోగ నియామ పత్రంపై సంతకం చేసి.. ఆ పత్రాన్ని దివ్యాంగురాలికి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ దేశాలతో ధీటుగా తెలంగాణను అభివృద్ధి పథంలో నడపటమే కాదు, పేదలు, నిస్సహాయకులు తమకు ఎవరూ దిక్కులేరనే బాధపడొద్దు, మీ బిడ్డగా, మీ సోదరుడిగా మీరు నాకు ఇచ్చిన బాధ్యతలు నెరవేస్తానని తెలంగాణ సీఎం ఎనుమల రేవంత్రెడ్డి హామీ ఇచ్చారు. గడచిన పదేళ్లల్లో తెలంగాణలో ప్రజాస్వామ్యం హత్యకు గురికాగా.. మానవహక్కులు లేవు, ప్రజలు తమ బాధను చెబితే వినే ప్రభుత్వం లేదు, దశాబ్ధకాలం ప్రజలు మౌనం పాటించారు, ఇలాంటి స్థితిలో ఇందిరమ్మ రాజ్యంలోనే మానవ హక్కులను కాపాడగలమని సోనియమ్మ ఉక్కు సంకల్పం, ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ సమిధగా మారి పోరాడిందన్నారు. మీరు ఇచ్చిన ఈ అవకాశంతో మేము పాలకులం కాదు, సేవకులం, మీకు సేవ చేయటమే మా బాధ్యత, ఈ అవకాశానికి గౌరవం కాపాడుతూ, తెలంగాణ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి కట్టుబడుతామని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా అన్నారు.తెలంగాణలో ప్రజారాజ్యం, సంక్షేమ రాజ్యం స్థాపనకు రేవంతన్నగా మీకు మాట ఇస్తున్నా, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యమకారులు, అమర వీరుల కుటుంబాల ఆకాంక్షలను నెరవేరుస్తానని వివరించారు. ఇందిరమ్మ రాజ్యంలో సామాజిక న్యాయం, సమానత్వం , సమాన అభివృద్ధి ఖాయం అన్నారు. ఆసిఫాబాద్ నుంచి అలంపూర్ వరకూ, ఖమ్మం నుంచి కొడంగల్ వరకూ అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి ఉంటుందని, సోనియా గాంధీ ఆశీస్సులతో, మల్లిఖార్జున్ ఖర్గే నాయకత్వంలో, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సూచనలతో తెలంగాణలో ప్రజారాజ్యం వెల్లివిరస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పదేళ్లు కష్టాలను అనుభవించి, మూడు రంగుల జెండాను భుజాన మోసిన లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారని, వీరి కష్టాన్ని గుండెల్లో ఉంచుకుంటా, ఎప్పుడు వచ్చి మీ కష్టాన్ని చెబితే తక్షణమే స్పందిస్తానని కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.



# సమగ్ర చట్టం కోసం పోరాడుతా!
## ఎంపీ నామ నాగేశ్వరరావు

- రైతు బిడ్డనే.. నాకూ రైతన్నల కష్టాలు తెలుసు
- పార్లమెంట్ సాక్షిగా రైతు చట్టాలపై పోరాడా.
- అఖిల పక్ష సమావేశం లోనూ ప్రస్తావించా
- న్యూఢిల్లీలో ఎంపీ నామ నాగేశ్వరరావు కు ఖమ్మం ప్రతినిధి బృందం వినతి

**టి మీడియా, డిసెంబర్ 7,న్యూఢిల్లీ:** వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకువచ్చేలా కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకువస్తానని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం న్యూఢిల్లీలో ఖమ్మం నుంచి వెళ్లిన ప్రతినిధి బృందానికి స్పష్టం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నేతృత్వంలోని ప్రతినిధి బృందం గురువారం న్యూఢిల్లీలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావును కలిసి మెమోరాండం అందజేసింది. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ తాను రైతు బిడ్డనని, వ్యవసాయం కోసం రైతు, కూలీలు ఎంత కష్ట పడతారో తాను ఎంతో దగ్గరగా చూశానన్నారు. అప్పులు చేసి,తీర్చలేక ఆత్మ హత్యలు చేసుకునే వారని అన్నారు. అందుకే పార్లమెంట్ లో ఎన్నో సార్లు రైతు వ్యతిరేక చట్టాలను , మోటార్లకు మీటర్లను అడ్డుకోవడం జరిగిందని గుర్తు చేశారు. దేశానికి వెన్నుముకైనా అన్నదాతల సమగ్ర వ్యవసాయ చట్టం కోసం చేయని పోరాటం లేదన్నారు. తాజాగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందు రోజు జరిగిన అఖిల పక్ష సమావేశం లో కూడా రైతు చట్టాల గురించి పార్లమెంటులో చర్చించాలని కేంద్రాన్ని కోరిన సంగతిని గుర్తు చేశారు.రైతుకు గిట్టుబాటు ధరకు సంబంధించిన చట్టం పై కూడా ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే చర్చించాలని కూడా తాను కోరినట్లు నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని. రోజుకు 600 రూపాయలు చొప్పున కూలి ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్లో 2,50,000 కోట్ల నిధులు కేటాయించాలని. ఉపాధి పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, దళిత గిరిజన పై జరుగుతున్న దాడులని నివారించాలని, దేశంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని తదితర సమస్యలపై ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు కు వినతిపత్రం అందజేయగా ఎంపీ నామ సానుకూలంగా స్పందించి, వారికి భరోసా ఇచ్చారు. ఎంపీ నామ ను కలిసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘంతో పాటు కెవిపిఎస్ నాయకులు మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసరావు , నందిపాటి మనోహర్, సాగర్, కెవి రెడ్డి, తేలపోలు రాధాకృష్ణ, కే లక్ష్మణరావు, వేణు, బంధం శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్గా గడ్డం ప్రసాద్ కుమార్

**టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్గా గడ్డం ప్రసాద్ కుమార్ నియమితులయ్యారు. గడ్డం ప్రసాద్ను స్పీకర్గా నియమిస్తూ కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. కాసేపటి క్రితమే కాంగ్రెస్ పార్టీ ఈ మేరకు ప్రకటనను విడుదల చేసింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ మూడో స్పీకర్గా గడ్డం ప్రసాద్ బాధ్యతలు నిర్వహించనున్నారు. వికారాబాద్ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గడ్డం విజయం సాధించారు. 2008లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన.. 2012లో మాజీ ముఖ్యమంత్రి కిరణ్కుమార్ రెడ్డి హయాంలో టెక్స్టైల్స్ మంత్రిగా పని చేశారు.




# ఇజ్రాయిల్ మారణకాండను ఖండించిన ప్రియాంకగాంధీ



**టి మీడియా, డిసెంబర్ 7,న్యూఢిల్లీ :** గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ గురువారం ఖండించారు. భారత్ న్యాయం వైపు నిలబడాలని ఆమె మోడీ ప్రభుత్వానికి సూచించారు. గాజాపై ఇజ్రాయిల్ "కనికరంలేని బాంబు దాడి " సంధికి ముందు కంటే మరింత క్రూరత్వంతో విరుచుకుపడుతోందని అన్నారు. న్యాయం వైపు నిలబడటం మరియు సాధ్యమైనంత త్వరగా కాల్పుల విరమణను ప్రకటించేలా చర్యలు చేపట్టడం అంతర్జాతీయ సమాజంలో సభ్యునిగా ఉన్న భారత దేశం యొక్క కనీస విధి అని స్పష్టం చేశారు. భారత్ ఎప్పుడూ న్యాయం కోసం నిలబడిందని, పాలస్తీనా చేపడుతున్న సుదీర్ఘ స్వాతంత్ర్య పోరాటానికి ప్రారంభం నుండి మద్దతు ఇచ్చిందని ఎక్స్లో ట్వీట్ చేశారు. ఒప్పందం ముందు కంటే ఇజ్రాయిల్ మరింత క్రూరంగా విరుచుకుపడుతోందని పేర్కొన్నారు. వైద్య సదుపాయాలను ధ్వంసం చేసిందని, ఆహారంతో పాటు కనీస సౌకర్యాలు అందకుండా అడ్డుకుంటోందని మండిపడ్డారు. పాలస్తీనా మొత్తం తుడిచిపెట్టుకుపోతోందని ప్రియాంక గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 10,000 మంది చిన్నారులు, 60కిపైగా జర్నలిస్టులు మరియు వందలాది మంది వైద్య సిబ్బంది సహా 16,000 మంది అమాయక పౌరులు హత్య చేయబడ్డారని అన్నారు. " వారు కూడా మనందరిలాగే కలలు, ఆశలు కలిగిన వ్యక్తులు, మన కళ్ల ముందే నిర్దాక్షిణ్యంగా హత్యకు గురవుతున్నారు. మన మానవత్వం ఎక్కడుంది " అని ప్రశ్నించారు. "దక్షిణాఫ్రికాలోని వర్ణవివక్ష పాలనకు వ్యతిరేకంగా మనం వారి ఆంక్షల కోసం పోరాడాం. పాలస్తీనాలోని మన సోదరులు, సోదరీమణులు చేస్తున్న స్వాతంత్ర్య పోరాటానికి ప్రారంభం నుండి మద్దతిస్తున్నాం. ప్రస్తుతం పాలస్తీనా భూమి పై నుండి వారిని తుడిచిపెట్టేందుకు మారణహోమం జరుగుతున్నా ఏమీ చేయలేకపోతున్నాం" అని ప్రియాంక గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ కోసం అంతర్జాతీయ వేదికపై నిలబడటం భారత్ కర్తవ్యమని ప్రియాంక పునరుద్ఘాటించారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన తాండూర్ విద్యార్థి




**టీ మీడియా, డిసెంబర్ 7, తాండూర్ :** మంచాల జిల్లా తాండూర్ మండలంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాల విద్యార్థి సిహెచ్ నిహాల్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ మాట్లాడుతూ.. మా పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థులపై చదువుతోపాటు క్రీడా స్ఫూర్తిని కలిగిస్తున్నామని నిహాల్ రాష్ట్రస్థాయిలో ఎంపికైనందుకు సంతోషంగా ఉందని అభినందించారు అదేవిధంగా పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజే కెసిఆర్ పై ఫిర్యాదు

**-కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అవినీతి**

**టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన రోజే మాజీ సీఎం కేసీఆర్‌కు షాక్ తగిలింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన అవినీతి పై సమగ్ర దర్యాప్తు జరి పించాలని తెలంగాణ హైకోర్టు న్యాయవాది రాపోల్ భాస్కర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు.మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పోలవరం కాంట్రాక్టర్ మెఘా కృష్ణారెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.తాగు, సాగు నీటి ప్రాజెక్టు పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లో భారీగా ఆర్థిక అవతవ కలు జరిగాయని, నకిలీ ఎస్టిమేషన్ల ద్వారా వేలాది కోట్ల ప్రజాధనం దోపిడీకి గురైందని



ఆరోపించారు.తెలంగాణ ప్రాంతంలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్ణయం జరిగిందన్నారు.మొత్తం ప్రాజెక్టు పనులు 7 లింకుల కింద 228 ప్యాకేజీలు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అయితే పనులు జరుగు తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంత్రులుగా హరీష్ రావు, కేటీఆర్, ఎంపీగా కవిత ఎన్నికయ్యారని..ఆ తర్వాత వీరంతా ప్రాజెక్టు అలైన్మెంట్లు, డిజైన్లు మార్చి వేసి కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిని, అంచనాలను పెంచారని ఆరోపించారు. మొత్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకోవాలని ప్రణాళిక రచించారని దీనిపై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోగా, అన్నారం బ్యారేజీ వద్ద లీకులు కనిపించాయి. ఈ నేపథ్యంలో కాళేశ్వరం పేరుతో కేసీఆర్ భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజే ఏసీబీకి ఈ ఫిర్యాదు రావడంతో ఎటువంటి చర్యలు ఉండబోతున్నాయనేది ఉత్కంఠగా మారింది..



## ఘనంగా అశ్వర్థ నారాయణ కళ్యాణం

**టీ మీడియా, డిసెంబర్ 7, మహానంది:** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో గురువారం అశ్వర్థ నారాయణ లక్ష్మి దేవి (రావి వేప చెట్ల) కి ఘనంగా కళ్యాణాన్ని నిర్వహించారు.పురోహితులు రెంటచింతల రామమూర్తి గణపతి పూజ, పుణ్యాహవాచనం, కంకణ ధారణ, యజ్ఞోపవీత ధారణ, మాంగల్య ధారణ, తలంబ్రాలు వంటి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక మాసంలో లోక క్షేమం కోసం ఈ కళ్యాణాన్ని నిర్వహిస్తారని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని అట్ల లక్ష్మీదేవి, పాశం వెంకట లక్ష్మమ్మ ,బోడెద్దుల లక్ష్మీదేవి తదితరులు ముఖ్య కార్యకర్తలుగా కళ్యాణోత్సవాన్ని చేయించారు. వధూవరుల తరఫున బోడెద్దుల అరుణ, రమేష్, గాజుల తులసమ్మ, రాజీవ్ దంపతులు కళ్యాణ కృతువును నిర్వహించారు. అదేవిధంగా పెద్దమ్మ దేవతకు కూడా ఘనంగా పూజ నిర్వహించారు.

## 10న ఉచితంగా 'ఆర్ ఎమ్ ఎస్ అవగాహన పరీక్ష

**టీ మీడియా, డిసెంబర్ 7, జవహర్ నగర్ :** ఆల్ ఇండియా లెవల్ రాష్ట్రీయ మిలటరీ స్కూల్స్ అవగాహన ప్రవేశ పరీక్షను ఈ నెల 10న ఉచితంగా నిర్వహిస్తున్నామని దమ్మాయిగూడ క్రాంతి కీన్ స్కూల్ ప్రిన్సిపల్ కళ్యాణి తెలిపారు. 6వ తరగతికి జరిగే ప్రవేశ పరీక్షకు 300సీట్లకు గాను దేశవ్యాప్తంగా తీవ్ర పోటీ ఉంటుందని గురువారం పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలు బెంగుళూరు, పూణే, చెన్నైలతో సహా ఇతర ప్రాంతాలు ఉన్నాయని, క్రాంతి కీన్ అకాడమీ ఫర్ ఆర్యంఎస్, సైనిక్ దమ్మాయిగూడ ఆధ్వర్యంలో ఈ నెల 10న ఆర్యాంఎస్ మాక్ టెస్ట్ ఆన్లైన్, ఆఫ్లైన్లో ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మాదిరి పరీక్షలో పాల్గొనదలచినవారు 8121212642కి వాట్సప్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ కళ్యాణి తెలిపారు. ఈ పరీక్షకు ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని, ఈ ఆర్యంఎస్ పరీక్ష సైనిక్ రాసే పిల్లలకు కూడా బాగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

## వరి పంటకోత ప్రయోగం తనిఖీ

**- మండల వ్యవసాయ శాఖ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి**

**టీ మీడియా, డిసెంబర్ 7, మహానంది:** మహానంది మండలం సీతారామపురం గ్రామంలో డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల బీమా పథకం, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద వరి పంటలో పంట కోత నిర్వహిస్తున్న ఈ ప్రయోగాన్ని గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి బి .నాగేశ్వర్ రెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు మహేశ్వరమ్మ పొలంలో 25 చదరపు మీటర్ల లో పంట కోత ప్రయోగం చేయగా, 19 కేజీల 600 గ్రాములు రావడం వచ్చిందని, ఎకరాకు 3,175 కేజీలు రావడం జరిగిందని. ఎకరాకు 40 బస్తాల పైనే వచ్చే అవకాశం ఉన్నదని, నిర్ధారణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ పంట కోత ప్రయోగాలలో ఒక గ్రామంలోని నాలుగు ప్రయోగాలలో వచ్చిన దిగుబడుల సరాసరి ఆధారంగా పంట బీమా ను ప్రభుత్వం వారు నిర్ణయించడం జరుగుతుందని, ఈ ఖరీఫ్ సీజన్లో అన్ని గ్రామాలలో కూడా వరి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఇన్సూరెన్స్ అధికారి అరుణ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్, తలార్లు, రైతులు పాల్గొన్నారు.



## మహానంది క్షేత్రంలో అయ్యప్పస్వామీ పడిపూజ కార్యక్రమం

**టీ మీడియా, డిసెంబర్ 7, మహానంది:** మహానంది క్షేత్రంలోని ఆలయం ముందు భాగాన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా గురువారం సాయంత్రం నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమం మహానంది గ్రామ అయ్యప్ప లతోపాటు గురుస్వామి భత్తిన కృష్ణమూర్తి బాబు ఆధ్వర్యంలో స్వామి వారినీ విశేషంగా పూల అలంకరణతో అలంకరించారు. ఈ మండపం లో అయ్యప్ప స్వామితో పాటు వినాయకుడి, కుమారస్వామి మండపాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో మొదటగా అయ్యప్ప స్వామికి విశేష ద్రవ్యాలతో అభిషేకం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులతో మండపం అంతా శరణాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప, భవాని, శివ స్వాములతో పాటు భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రేవంత్, భట్టిలకు జగన్ శుభాకాంక్షలు

**టి మీడియా, డిసెంబర్ 7,అమరావతి:**తెలంగాణ రాష్ట్ర చరిత్రలో రెండో ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ఇవాళ పదవీప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో "తెలంగాణ రాష్ట్రంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వానికి అభినందనలు. ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి, మంత్రులకు శుభాకాంక్షలు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సోదరభావం, సహకారం పరిఢవిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.



## నల్లమల్ల ఘాట్లో లారీ బోల్తా పడి వ్యక్తి మృతి

**టీ మీడియా, డిసెంబర్ 7, మహానంది:** మహానంది మండలం పరిధిలోని నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల అడవి ప్రాంతంలోని దొరబావి వంతెన వద్ద ఉన్న లోయలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి లారీ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా గిద్దలూరు నుంచి ఇనుప కడ్డీల లోడుతో నంద్యాల వైపు వెళ్తున్న సమయంలో దొరబావి మలుపు వద్ద అదుపుతప్పి లోయలో పడిందని వాహనదారులు తెలిపారు. ఈ ప్రమాదంలో క్లీనర్ సుబ్బయ్య మృతి చెందగా, డ్రైవర్ ఖాజా హుస్సేన్ కి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న మహానంది రోడ్డు భద్రత విభాగం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని, గాయాలై అపస్మారకస్థితిలో ఉన్న డ్రైవర్ ఖాజా హుస్సేన్ నీ గాజులపల్లె ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వీరిద్దరూ నంద్యాల జిల్లా పాణ్యం మండల కేంద్రానికి చెందినవారిగా వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా వాహదారులు మాట్లాడుతూ నల్లమల అడవి ప్రాంతంలో మూల మలుపులు వద్ద సూచిక బోర్లు లేకపోవడంతో, ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని, ఈ ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, మూల మలుపులు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



## తెలంగాణ ప్రగతికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తా

**-రేవంత్ కు మోడీ హామీ**

**%టీ మీడియా, డిసెంబర్ 7, ఢిల్లీ:**తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి ప్రధాని నరేంద్రమోడీశుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఇంగ్లిష్, తెలుగు భాషలలో ప్రధాని ట్వీట్ చేశారు. తెలంగాణకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. 'తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి అభినందనలు. రాష్ట్ర ప్రగతికి, పౌరుల సంక్షేమానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తానని నేను హామీ ఇస్తున్నాను' అంటూ ట్వీట్ చేశారు.



# బుల్లెట్ నుంచి బ్యాలెట్..

## -మంత్రిగా మాజీ నక్సలైట్..

## -సీతక్క ప్రయాణం ఇదే

**టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్:**దోపిడీని, దుర్మార్గాన్ని, పాలకుల కిరాతకత్వాన్ని భరించలేక ఉద్యమ పంథా ఎంచుకున్నారు సీతక్క. బానిసల్లా బతికేకంటే, మనుషుల్లా గౌరవ ప్రదంగా జీవించాలన్న కారణంగానే నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనశక్తి సాయుధ పోరాటంలో మహిళా నక్సలైట్‌గా, దళం లీడర్‌గా ప్రధాన భూమిక వహించారు.ఏ పదవిలో ఉన్నా, ఎన్ని ఉన్నత శిఖరాలకు చేరుకున్నా.. తానూ మాత్రం ములుగు నియోజకవర్గ ప్రజల సేవకురాలినేనంటున్నారు మంత్రి సీతక్క. మంత్రి పదవి దక్కడంపై సంతోషం వ్యక్తం చేస్తూనే తెలంగాణ ప్రజలు తనపై మరింత పెద్ద బాధ్యతను పెట్టారన్నారు. తెలంగాణలో నియంతృత్వాన్ని తరిమికొట్టి ప్రజాస్వామ్యానికి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. ప్రజలంతా ఆశించిన సంక్షేమ రాజ్యం తీసుకొస్తామని, రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తామని సీతక్క వెల్లడించారుఎల్బీ స్టేడియం వేదికగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా సీతక్క ప్రమాణ స్వీకారం చేశారు. ఆమెతో గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ ప్రమాణస్వీకారం చేయించారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. సీతక్క మూడుసార్లు ఎమ్మెల్యేగా ములుగు శాసనసభ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు.ధనసరి అనసూయ అలియాస్ సీతక్క 1988 లో నక్సల్ పార్టీలో చేరినప్పుడు ఆమె వయస్సు 14 సంవత్సరాలు. 10 వ తరగతి చదువుతున్న సమయంలో పోరాట పటిమను గుర్తించిన నక్సల్స్ ఉద్యమ వైపు ఉపిరిపోశారు. పూలన్ దేవి రచనల నుండి ప్రేరణ పొంది, ఆర్థిక దోపిడీ కులవాద వివక్షతో ఆగ్రహంగా ఉన్న ఆదివాసీరాలు సీతక్క, తొలుత విప్లవోద్యమం వైపు అడుగులు వేశారు. ఆ మార్గంలో జనశక్తి (సీపీఐ) (ఎంఎల్) పార్టీలో చేరారు. ఏళ్లు గుడుస్తున్నా ఆదివాసుల మీద, అణగారిన వర్గాలమీద జరగుతున్న దౌర్జన్యాలను భరించలేకపోయారు సీతక్క. శతాబ్దాలుగా సాగిపోతున్న మెరికల్లాంటి యువతీయువకులు ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నా, ఆ మార్గానికి అంకితమయ్యారు. అడవులలో, కొండలు, గుట్టలలో నిరంతరం మృత్యువు వెన్నాడుతుండగా, నిద్రాహారాలు కరువై అత్యంత కఠోరమైన పోరాటం సాగిస్తూ ఆ ఉద్యమంలోనే ప్రయాణం సాగించారు సీతక్క.దోపిడీని, దుర్మార్గాన్ని, పాలకుల కిరాతకత్వాన్ని భరించలేక ఉద్యమ పంథా ఎంచుకున్నారు సీతక్క. బానిసల్లా బతికేకంటే, మనుషుల్లా గౌరవ ప్రదంగా జీవించాలన్న కారణంగానే నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనశక్తి సాయుధ పోరాటంలో మహిళా నక్సలైట్‌గా, దళం లీడర్‌గా ప్రధాన భూమిక వహించారు. చివరికి వ్యవస్థలోపల తమ సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయనే విశ్వాసాన్ని కోల్పోయి, ప్రజాస్వామిక పరిష్కారం నక్సలైటు మార్గంలో కూడ నెరవేరలేదు. నక్సలైటుపార్టీ సభ్యులలో కొన్ని సైద్ధాంతిక వివాదాలు, వ్యక్తిగత విభేదాల అప్రదిష్ట పాలయింది. చాలా సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపారు. మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవాలని నందమూరి తారక రామారావు పిలుపునిచ్చారు. తెలిసీ తెలియని వయస్సులో అమాకత్వంతో తప్పుదారి పట్టిన యువతలో కొందరు నేటికీ నిషేధిత మావోయిస్టు సంస్థలో కొన సాగుతున్నారని వారు వెంటనే జనజీవన స్ర వంతిలో కలవాలని అడవుల్లో కుటుంబాలను విడిచి అనారోగ్యాల పాలవుతూ సాధించేదేమీలేదన్నారు నందమూరి తారక రామారావు.తబిడ్డల జాడ కోసం తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారని మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలిసిపోయిప్రశాంతమైన జీవనాన్ని గడపడానికి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. అత్యంత స్నేహ పూరితంగా మనస్ఫూర్తిగా మీ రాక కోసం ఎదురుచూస్తుందని పేర్కొన్నారు. దీంతో పోరుబాట వదిలి లొంగిపోయారు.వివిధ హోదాల్లో పని చేసి సీతక్క కామ్రేడ్‌గా దాదాపు రెండు దశాబ్దాలు గడిపారు. ఈ సమయంలో ఆమె దళ కమాండర్ నక్సల్ నాయకుడిని వివాహం చేసుకున్నారు. వారికి ఒక కొడుకు. ఆ సమయంలో తనకు తాను పోలీసులకు లొంగిపోయింది. ఇక ఆమె అజ్ఞాత జీవితానికి గుడ్‌బై చెప్పి జన జీవన స్రవంతిలోకి వచ్చారు. 2001లో హైదరాబాద్లో న్యాయవాదిగా మారడానికి ఎల్.ఎల్.బి చదివింది. చట్టం అధ్యయనం చేసిన తర్వాతే ఆమెకు ప్రజా విధానం, పాలనపై ఆసక్తి ఏర్పడింది. సీతక్క సామాజిక సేవలో చురుకుగా ఉండి, స్థానికంగా నాయకురాలిగా పేరుఉన్నందున, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమెకు టికెట్ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. పోరుబాటను వీడిన సీతక్కరాజకీయ రంగప్రవేశం చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. జనజీవన స్రవంతిలోకి వచ్చిన ఆమె మొదటిసారి బ్యాలెట్ పోరులో దిగారు.

2004లో తొలిసారిగా తెలుగు దేశం పార్టీ తరుపున పోటీ చేసిన సీతక్క, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య చేతిలో ఓడిపోయారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్ పై గెలుపొందారు. తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టింది సీతక్క, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత జరిగిన 2014 వరుసగా మూడోసారి టీడీపీ అభ్యర్థినిగా బరిలో అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి అజ్మీరా చందులాల్ చేతిలో ఓడిపోయారు.ఆ తరువాత తెలుగు దేశం పార్టీని వీడిన సీతక్క కాంగ్రెస్ గూటికి చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి అజ్మీరా చందులాల్ పై 22,671 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం నుంచి మరోసారి గెలిచిన ఆమె మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.






# రేవంత్ సర్కార్ లో మంత్రులకు శాఖలు

**టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి సర్కార్ లో నేడు 11 మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.. వారందరికీ ముఖ్యమంత్రి రేవంత్ శాఖలను కేటాయించారు.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న భట్టి విక్రమార్కకు కీలకమైన రెవెన్యూ శాఖను అప్పగించారు.. ఇక హోం మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహరించనున్నారు.. కోమటిరెడ్డికి మునిసిపల్, దుద్దిళ్లకు ఆర్ధికం, పొంగులేటికి నీటిపారుదల, కొండా సురేఖకు మహిళా సంక్షేమం శాఖలు లబించాయి..ఇక దామోదర రాజనరసింహ వైద్య, ఆరోగ్యం, జూపల్లి కృష్ణారావుకి పౌరసరఫరాలు, సీతక్కకు గిరిజన సంక్షేమం, తుమ్మలకు రోడ్డు భవనాలు, పొన్నంకు బిసి సంక్షేమ శాఖలు కేటాయించారు..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేతల శుభాకాంక్షలు..

**టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్:**ముఖ్యమంత్రిగా రేవంత్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు తమ శుభాకంక్షలు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు స్పందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన భట్టి విక్రమార్కతోపాటూ సహచర మంత్రి వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. హరీష్ రావుతోపాటూ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి కూడా తన ట్విట్టర్ వేదికగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి అలాగే మరో 11 మంది మంత్రులకు కూడా తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.





## వికలాంగురాలు రజనీకి తొలి ఉద్యోగం

**-నియామక పత్రం అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి**

**టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్:**తెలంగాణ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను నిలబెట్టుకున్నారు.ఈ క్రమంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను తప్పక అమలు పరిచే అభయ హస్తంపై తొలి సంతకం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దివ్యాం గురాలైన రజినికి ఉద్యోగం ఇస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి రజిని ఉద్యోగ నియామక ఫైల్‌పై రెండో సంతకం చేశారు. అనంతరం ఉద్యోగ నియా మక పత్రాన్ని దివ్యాం గురాలైన రజినికి అందజేశారు.అలాగే జ్యోతిరావు పూలే ప్రజా భవన్ ప్రగతి భవన్లో శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రజా దర్బార్ నిర్వహిస్తామని అన్నారు. దానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు



## వైద్యశాఖ సిబ్బందిపై ఎస్మా

**-ప్రయోగించిన ఒడిశా ప్రభుత్వం**

**టి మీడియా, డిసెంబర్ 7,భువనేశ్వర్ :** వైద్యశాఖ సిబ్బంది సమ్మెపై నిషేధం విధిస్తూ బుధవారం అర్ధరాత్రి ఒడిశా ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించింది. పారామెడికల్ సిబ్బంది సహా నర్సులు, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్స్, క్లాస్ 3 మరియు 4 ఉద్యోగుల సమ్మెపై నిషేధం విధించేందుకు ఎసన్షియల్ సర్వీసెస్ (మెయింటెనెన్స్) యాక్ట్ (ఎస్మా)ను విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఉత్తర్వులు డిసెంబర్ 6 నుండి ఆరు నెలల పాటు అమలులో ఉంటాయని ఆరోగ్య శాఖ తెలిపింది. పేద ప్రజలకు, అత్యవసర రోగులకు అంతరాయం లేకుండా నిరంతరాయంగా వైద్యసేవలు అందించేందుకు రాష్ట్రంలోని వైద్య సేవలకు సంబంధించిన ఉద్యోగుల ( కాంట్రాక్ట్ ఉద్యోగులు సహా) సమ్మెపై నిషేధం విధిస్తున్నట్లు ఆరోగ్య శాఖ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక వైద్య సైవా కేంద్రాలు, ప్రభుత్వ గ్రాంట్లతో నిర్వహించే మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులు సహా ప్రభుత్వ గ్రాంట్లతో నడిచే హెల్త్ ఇన్‌స్టిట్యూషన్స్‌లలో పనిచేసే సిబ్బందికి బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే మునిసిపల్ ఆస్పత్రులు, ఇఎస్ఐ, కటక్‌లోని ఆచార్య హరిహర్ రీజనల్ కాన్సర్ సెంటర్, ప్రాంతీయ వెన్నెముక ఆస్పత్రులతో పాటు జైళ్లు, పోలీస్ ఆస్పత్రుల సిబ్బంది కూడా నిషేధపు ఉత్తర్వుల పరిధిలోకి వస్తారని ప్రకటించింది.



## నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**పలువురు నేత లు హాజరు**

**టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్:**తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేశారు.హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రేవంత్‌తో గవర్నర్ తమిళిసై ప్రమాణం చేయించారు. అనంతరం పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు జూబ్లీ హిల్స్ పెద్దమ్మతల్లి గుడికి కుటుంబ సమేతంగా వెళ్లిన రేవంత్ రెడ్డి.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎల్బీ స్టేడి యానికి చేరుకున్నారు.మార్గమధ్యలో గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి నివా ళులర్పించారు.ఉప ముఖ్యమంత్రిగా మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ప్రమాణం చేయనున్నారు.మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, దామోదర రాజనర్సింహా, సుదర్శన్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు చేత మంత్రులుగా గవర్నర్ ప్రమాణం చేయిస్తారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రా పాల్గొన్నారు.వీరితోపాటు హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుక్విందర్ సుఖు, తాజా మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా, ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.



# ఖర్గే, సోనియాకు స్వాగతం పలికిన డిప్యూటీ సీఎం భట్టి

## -అభినందనలు తెలిపిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వీరయ్య

## -ప్రమాణ స్వీకారం ముందు దంపతుల పూజలు

**టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్** :తెలంగాణ మంత్రిమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి హైదరాబాద్ విచ్చేసినఏఐసిసి అధ్యక్షులు, మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ లకు తాజ్ కృష్ణ హెూటల్ వద్ద గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం గా పదవీ బాధ్యతలు ఇచ్చినందుకు వారికి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు.

**దేవుడి గదిలో వైఎస్ చిత్రపటానికి పూజలు**

ప్రమాణస్వీకారోత్సవానికి బయలుదేరే ముందు భట్టి విక్రమార్క మల్లు దంపతులు తన నివాసంలోని పూజ గదిలో ఈరోజు ఉదయం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తనకున్న గురుభక్తిని చాటుకున్నారు.

**అభినందనలు తెలిపిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో డిప్యూటీ సీఎం గా ప్రమాణ స్వీకారం చేయనున్న భట్టి విక్రమార్కుని ఆయన నివాసంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదేం వీరయ్య కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

**ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు వెల్లివెత్తిన అభినందనలు**

భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం గా ప్రమాణ స్వీకారం చేస్తున్నారని తెలియడంతో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పెద్ద ఎత్తున హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఆయన నివాసానికి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేల మంది కార్యకర్తలు తల్లి రావడంతో భట్టి నివాసం కిటకిటలాడిపోయింది. పండుగ వాతావరణం తలపించేలా సందడి వాతావరణం నెలకొన్నది. ఇంటి ముందు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పలువురు నాయకులు కార్యకర్తలు శాలువాలు కప్పి పుష్ప గుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

# తెలంగాణ మంత్రుల ప్రొఫైల్

**టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది. రాష్ట్ర ఏర్పడిన తరువాత రెండుసార్లు బీఆర్ఎస్ పార్టీయే అధికారంలోకి వచ్చింది. కానీ..తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే పట్టుదల నెరవేరేందుకు దాదాపు 10ఏళ్ల పట్టింది. ఈ కృషి ఫలించి ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరింది. సీఎంగా పీసీసీ చీఫ్ రేవంత్, డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్కతో పాటు 11మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. రేవంత్ క్యాబినెట్ లోని నేతలు వారి నేపథ్యం ఏంటో తెలుసుకుందాం..

## సీఎంగా ఎనుముల రేవంత్‌రెడ్డి..

సీఎంగా ఎనుముల రేవంత్‌రెడ్డి. విద్యార్థి సంఘం నేత నుంచి సీఎం స్థాయికి ఎదిగిన వ్యక్తి. రేవంత్ రాజకీయ జీవితం అంతా నల్లేరుమీద నడక కాదు. ఎన్నో స్ట్రగుల్స్ తో సీఎం స్థాయికి చేరుకున్న వ్యక్తి. జడ్పీటీసి స్థాయి నుంచి సీఎం స్థాయికి ఎదిగిన నేత. 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల స్థానం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. తరువాత టీడీపీలో చేరారు. 2009లో అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుండి పోటీ చేసి గెలుపొందారు. 2014లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సీఎంగా ఉన్న చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా మెలిగారు. ఎన్నో సలహాలు ఇచ్చేవారు. ఆయన సలహాలను చంద్రబాబు పరిగణలోకి తీసుకోవటమే కాకుండా వాటిని ఇంప్లిమెంట్ చేసేవారని ఆయన పలు ఇంటర్వ్యూల్లో తెలిపారు. టీడీపీలో పలు కీలక బాధ్యతల్ని పోషించారు.ఏపీ, తెలంగాణ విడిపోయాక తెలంగాణలో టీడీపీ ప్రాభవం తగ్గిపోయింది. దీంతో రేవంత్ రెడ్డి ఏపీలో చంద్రబాబు వద్దకు స్వయంగా వెళ్లి పరిస్థితిని వివరించి తాను పార్టీనుంచి తొలగిపోతున్నానని పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. ఆ సమయానికి తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి ఏమాత్రం బాగాలేదు. బీఆర్ఎస్ హవాతో కాంగ్రెస్, టీడీపీల ప్రాభవం వెలవెలబోయింది.

కాంగ్రెస్ పార్టీలో చేరిన అతి తక్కువకాలానికే రేవంత్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. 2018 డిసెంబరులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కొడంగల్ నుండి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. కానీ..టీపీసీసీ చీఫ్‌గా పార్టీని అధికారంలోకి తీసుకురావడలో సక్సెస్ అయ్యారు.రెండు సార్లు %మీూా%, ఒకసారి ఎంపీగా విజయం సాధించిన రేవంత్ కాంగ్రెస్ లో కీలకంగా మారారు. తాజా ఎన్నికల్లో విజయం సాధించటంలో కీలకంగా మారారు. 2009, 2014లో కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపు సాధించారు. 2019లో మల్కాజిగిరి ఎంపీగా విజయం..2023 ఎన్నికల్లో కొడంగల్ నుంచి గెలుపు ఇలా కాంగ్రెస్ ను ఎట్టకేలకు అధికారంలోకి తీసుకురావటంతో కృతకృత్యులయ్యారు..

## రేవంత్ క్యాబినెట్ మంత్రులు వీరే..

### భట్టి విక్రమార్క, మధిర




సీఎల్పీ నేతగా బీఆర్ఎస్ సర్కార్‌పై రాజీలేని పోరాటం
పాదయాత్రతో పార్టీని బలోపేతం చేసిన నేత
మధిర నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా విజయం
2009,14,18,23 ఎన్నికల్లో %మీూా%గా ఎన్నిక
2009-11 వరకు ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి చీఫ్ విప్
2011-14 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్

### కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ




నల్గొండ జిల్లాలో ప్రజాదరణ ఉన్న నేత
గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం
ఐదుసార్లు %మీూా%, ఒకసారి ఎంపీగా విజయం
1999, 2004, 09, 14, 23 ఎన్నికల్లో నల్లగొండ నుంచి విజయం.వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి క్యాబినెట్‌లో పనిచేసిన అనుభవం.
2019లో భువనగిరి ఎంపీగా విజయం

### ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, హుజూర్‌నగర్




కాంగ్రెస్ అధిష్టానంతో సత్సంబంధాలు
పీసీసీ మాజీ అధ్యక్షుడు, టీపీసీసీ కీలక నేత
ఆరుసార్లు %మీూా%గా, ఒకసారి ఎంపీగా విజయం
1999, 2004, 2009, 2014, 2018, 2023 ఎన్నికల్లో %మీూా%గా గెలుపు
2019లో నల్లగొండ నుంచి ఎంపీగా విజయం

### దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంథని




తెలంగాణ కాంగ్రెస్‌లో ముఖ్యమైన నేతల్లో ఒకరు
ఏఐసీసీ పెద్దలతోనూ విస్తృత సంబంధాలు
ఈ ఎన్నికల్లో మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు
గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం
మంథని నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపు
1999, 2004, 2009, 2018, 2023 ఎన్నికల్లో %మీూా%గా గెలుపు

### కొండా సురేఖ, వరంగల్ ఈస్ట్




ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫైర్‌బ్రాండ్ లీడర్‌గా గుర్తింపు
గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం, విషయ పరిజ్ఞానం
ఐదుసార్లు ఎమ్మెల్యేగా విజయం
1999, 2004, 2009, 2014, 2023 ఎన్నికల్లో %మీూా%గా విజయం

### దామోదర రాజనరసింహ, అందోల్




ఉమ్మడి ఏపీలో మాజీ ఉప ముఖ్యమంత్రి
దామోదర ఫ్యామిలీ కాంగ్రెస్ పార్టీకి వీరవిధేయుడిగా గుర్తింపు
అందోల్ నుంచి ఐదుసార్లు %మీూా%గా విజయం
1989, 2004, 2009, 2014, 2023 ఎన్నికల్లో %మీూా%గా గెలుపు
మంత్రిగా పనిచేసిన అనుభవం

### సీతక్క @ అనసూయ, ములుగు




%ూ% సామాజిక వర్గంలో బలమైన మహిళా నేత
రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ అండదండలు
గతంలో 15 ఏళ్లు మావోయిస్టుగా అజ్ఞాతవాసం
ములుగు నుంచి మూడుసార్లు %మీూా%గా గెలుపు
2009లో తొలిసారి %మీూా%గా విజయం
2018, 2023 ఎన్నికల్లో %మీూా%గా గెలుపు

### పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పాలేరు




ఖమ్మం జిల్లాలో బలమైన లీడర్
2014లో ఖమ్మం ఎంపీగా గెలుపు
2023 ఎన్నికల్లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపు
ఒకసారి %మీూా%, ఒకసారి ఎంపీగా విజయం

### తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం




సీనియర్ నేత, సుదీర్ఘ రాజకీయ అనుభవం
గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం
ఆరుసార్లు %మీూా%, ఒకసారి %మీూజ%గా విజయం
ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ క్యాబినెట్‌లో పనిచేసిన అనుభవం

### జూపల్లి కృష్ణారావు, కొల్లాపూర్




దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి కీలకంగా పనిచేసిన నేత
కొల్లాపూర్ నుంచి వరుసగా 5 సార్లు ఎన్నికైన తొలి ఎమ్మెల్యే
మొత్తం ఆరుసార్లు %మీూా%గా విజయం
కాంగ్రెస్, టీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన అనుభవం

### పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్




ఉత్తర తెలంగాణలో బలమైన బీసీ నేత
విద్యార్థి రాజకీయాల నుంచి కాంగ్రెస్ పార్టీతోనే ప్రయాణం
2009లో కరీంనగర్ ఎంపీగా విజయం
తొలిసారి అసెంబ్లీకి ఎన్నిక

# రాజకీయాల్లో అపర చాణిక్యుడు జూపల్లి కృష్ణారావు

**టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :** కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వ కేబినేట్ మంత్రి.తెలంగాణ ప్రభుత్వంలో మంత్రిగా విధులు నిర్వహించనున్నారు జూపల్లి కృష్ణారావు.

## వ్యక్తిగత వివరాలు



జననం :
1955 ఆగస్టు 10
కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ జిల్లా తెలంగాణ.
రాజకీయ పార్టీ :
కాంగ్రెస్
జీవిత భాగస్వామి :
సుజనజి
సంతానం :
వరుణ్, అరుణ్
నివాసం :
హైదరాబాద్.

ఐదేళ్ల విరామం తర్వాత మళ్లీ మంత్రి పదవి. సంబురాల్లో పాలమూరు జిల్లా కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావుకు దక్కింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం, రాజకీయ చితురుడు అయిన జూపల్లి కృష్ణారావుకు ఐదేళ్ల విరామం అనంతరం మంత్రి పదవి దక్కింది. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామానికి చెందిన శేషగిరిరావు, రత్నమ్మ దంపతులకు మొత్తం ఏడుగురు సంతానంలో ఆరవ సంతానం కృష్ణారావు. ఆయన 1955, ఆగస్టు 10వ తేదీన జన్మించారు. 1999వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004లో ఈ స్థానం పొత్తులో భాగంగా టీఆర్ఎస్‌కు కేటాయించడంతో జూపల్లి కృష్ణారావు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. 2009, 2012 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలల్లోనూ జూపల్లి కృష్ణారావు విజయం సాధించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్లలో జూపల్లి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, పౌరసరఫల శాఖ, దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రిగా పనిచేశారు.తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి, తన మంత్రి పదవికి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. 2012లో జరిగిన ఉప ఎన్నికలో జూపల్లి గెలుపొందారు. 2014వ సంవత్సరంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. కేసీఆర్ ప్రభుత్వంలో భారీ పరిశ్రమలు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా పనిచేశారు. 2018లో జరిగిన ఎన్నికలలో ఎవరు ఊహించని విధంగా జూపల్లి ఓటమి పాలయ్యారు. తనపై గెలిచిన హర్షవర్ధన్ రెడ్డిని బీఆర్ఎస్‌లోకి తీసుకోవడంతో ఆయన రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. అదే పార్టీలో కొనసాగుతూ తన కేడర్ దెబ్బతినకుండా ఉండేందుకు పార్టీ సహకరించకపోయినా తన అనుచరులను పోటీ చేయించి స్థానిక సంస్థలలో గెలిపించుకున్నారు. టికెట్టు తనకే వస్తుందనే ఆశతో ఉన్నాడు.సిట్టింగ్‌లకే టికెట్ ఇస్తామని సీఎం ప్రకటించడంతో జూపల్లి కృష్ణారావు పార్టీ మారేందుకు సన్నద్ధం కావడం, ఖమ్మం జిల్లా నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావుతో సంప్రదింపులు జరపడంతో టీఆర్ఎస్ నుండి బహిష్కరణకు గురయ్యాడు. కాంగ్రెస్ పార్టీలో చేరిన జూపల్లికి కొల్లాపూర్ నుండి పోటీ చేసే అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ కల్పించింది. ఇప్పటికే ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసే ఆరవసారి ఓడిపోయిన జూపల్లి కృష్ణారావు ఏడవసారి పోటీ చేసి ఘన విజయం సాధించాడు. దీనితో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జూపల్లి కృష్ణారావుకు మళ్ళీ మంత్రి పదవి వరించింది. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, జూపల్లి అనుచరులు ఉత్సాహంగా సంబురాలు జరుపుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తెలంగా కేబినెట్లో ప్రస్తుతం మంత్రిగా కొనసాగనున్నారు.అపార చాణిక్యునిగా రాజకీయాలలో చివరి క్షణాల్లో సక్సెస్ సాధించే డైనమిక్ లీడర్ ఎవరి అంచనాలకు దొరకని రాజకీయ చతురత జూపల్లిది.

తెలంగాణ రాష్ట్రంలో చిట్ట చివరి నియోజకవర్గం కొల్లాపూర్ నుండి ఆరుసార్లు శాసనసభ్యునిగా ఎన్నికై మంత్రివర్గంలో కొనసాగుతున్న సీనియర్ నాయకులు.

నాడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో జీరో స్థాయి నుంచి టిఆర్ఎస్ ను బలోపేతం చేసిన ఏకైక మొనగాడు.. అంతే! దూకుడుతో మళ్ళీ టిఆర్ఎస్ ను జీరో స్థాయికి దిగజార్చి కాంగ్రెస్ కు పూర్వవైభవం తెచ్చిన రాజకీయ చాణిక్యుడు.

భవిష్యత్తులో ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి మరో ముఖ్యమంత్రిగా జూపల్లి కృష్ణారావును చూడొచ్చని ప్రజలు చర్చించుకుంటున్నారు.



# ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు

**టీ మీడియా, డిసెంబర్ 7, తాండూర్ :** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తాండూర్ మండలంలోని జడ్పీఎస్ఎస్ తంగళ్లపలి పాఠశాల యందు మండల స్థాయి యుడైస్ ప్లేస్ పై అవగాహన కార్యక్రమం మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలల యొక్క విద్యార్థుల వివరాలు, పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఆన్లైన్లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం ఈ వివరాల ఆధారంగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు, యూనిఫాంలో పాఠశాల సౌకర్యాలు మంజూరు చేయబడతాయని తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మల్లేశం, కాంప్లెక్స్ హెచ్ఎంలు డి శ్రీనివాస్, జయ ప్రకాష్, ప్రేమలత, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ వేణుగోపాల్ రావు, సి సి ఓ ప్రశాంత్, సిఆర్పిలు పాల్గొన్నారు.